RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 107 ఆదివారం ఫిబ్రవరి 9 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# చిల్లేపల్లి టోల్గేట్ నిబంధనలకు విరుద్ధంగా



-అరకొర వసతులతో చిల్లేపల్లి టోల్ గేట్ ప్రారంభం....?

- నిబంధనలు పాటించని చిల్లేపల్లి టోల్ గేట్ అధికారులు

-నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాము

-రాత్రికి రాత్రే టోల్గేట్ ప్రారంభం సరైన వసతులు లేకుండా

-పాత నిబంధనలే పాటించాలి

-గతంలో టోల్గేట్ వారు 20 కిలోమీటర్ల పరిధిలో వాహనాలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం

-నేడు అదే నిబంధనలు పాటించాలి

- టోల్గేట్ యాజమాన్యం మెడలు వంచ్చుతాం

-ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను డిమాండ్

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:చిల్లేపల్లి టోల్గేట్ లో గత నిబంధనలే పాటించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్ల పట్టణ మరియు



మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ.... గతంలో టోల్గేట్ వారు 20 కిలోమీటర్ల పరిధిలో వాహనాలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారని, నేడు అదే నిబంధనలు పాటించాలని, అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు అర్ధరాత్రి పూట ఎవరికీ తెలియ చెప్పకుండా అర్ధాంతరంగా ఎందుకు టోల్గేట్లు ప్రారంభించారని, పూర్తి వసతులు ఏర్పాటు చేసిన తర్వాతే ప్రారంభించాలని ఆయన ప్రశ్నించారు. గతంలో టోల్ గేటు ప్రారంభించే ముందు సంబంధిత రోడ్లు భవనాల శాఖ మంత్రి తో పాటు స్థానిక శాసనసభ్యులను స్థానిక ప్రజాప్రతినిధుల,ప్రజల సమక్షంలో ప్రారంభించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పాల్పడితే ఏఐవైఎఫ్ తో పాటు అన్ని ప్రజాసంఘాలను సామాజిక సంస్థలను కలుపుకొని ఉద్యమం చేసి టోల్గేట్ యాజమాన్యం మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్ పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికె భరత్, వివేక్,జయత్ నక్క వెంకట్ ఎస్కే సైదా ఉన్నారు